


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




# భద్రాద్రి కొత్తగూడెం



## ఇసుక కొరత నివారించాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: ఎస్కే సాబీర్ పాషా**

**అభివృద్ధి పనులకు ఇసుక అందుబాటులోకి తేవాలని డిమాండ్.**

**ధరల పెరుగుదలపై 10న కలెక్టరేట్ ముట్టడి పిలుపు**

**పాల్వంచ, జూన్ 6, ప్రజాజ్యోతి:** జిల్లాలో ఇసుక కొరతను వెంటనే నివారించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన సీపీఐ పాల్వంచ మండల విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఇసుక కొరత కారణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు


మిగతా 4లో...


## సింగరేణి మెడికల్ బోర్డు

# మిస్టరీపై ఏసీబీ కన్ను

- ప్రజాజ్యోతి కథనం తర్వాత కొత్త మలుపు..! - ఏసీబీ విచారణ కొనసాగుతోందన్న సమాచారం

- ఇప్పటికే ఇద్దరు అరెస్టు.. శాఖాపరమైన చర్యలూ - మెడికల్ మాయాజాలంపై ముందుగానే ప్రశ్నించిన ప్రజాజ్యోతి

- మెడికల్ బోర్డు వ్యవహారంలో అసలు సూత్రధారులు ఎవరూ..?

మెడికల్ బోర్డు వ్యవహారంలో అసలు నిజాలు బయటపడాలంటున్న కార్మిక వర్గాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , జూన్ 6 (ప్రజాజ్యోతి ) సింగరేణి మెడికల్ బోర్డు వ్యవహారంలో అక్రమాలు జరుగుతు న్నాయంటూ కార్మిక వర్గాల్లో చాలా కాలంగా వినిపిస్తున్న ఆరోపణ లకు తాజాగా కొత్త ఊపు వచ్చింది. మెడికల్ బోర్డుల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణ కొనసాగుతోందని ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులు అరెస్టైనట్లు సింగరేణి


7లో..





## యువతి మృతి వెనక

# అసలు నిజాలేమిటి..?

**జిల్లాలో చర్చనీయంశంగా మారిన పీవీకే-5 అప్రెంటిస్ యువతి మరణం**

**సోషల్ మీడియాలో చర్చలు.. ప్రజాజ్యోతి కథనం తర్వాత వేగం పెరిగిన వ్యవహారం**

**రంగంలోకి దిగిన గిరిజన, ఎస్సీ-ఎస్టీ సంఘాలు**

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రం**

**పోలీసులు, సింగరేణి విజిలెన్స్ సమగ్ర విచారణ జరపాలన్న డిమాండ్**




7లో..





కొత్తగూడెం, జూన్ 6 (ప్రజాజ్యోతి) సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే-5 ఇంక్లైన్‌లో అప్రెంటిస్‌గా పనిచేసిన గిరిజన యువతి (23) మృతి ఘటన రోజురోజుకూ మరింత చర్చనీయాంశంగా మారుతోంది. యువతి మరణానికి దారితీసిన పరిస్థితులపై అనేక ప్రశ్నలు తలెత్తుతుండగా సోషల్ మీడియాతో పాటు ప్రజాసంఘాల్లోనూ ఈ అంశంపై విస్తృత చర్చ సాగుతోంది. యువతి మరణం వెనక అసలు కారణాలేమిటి..? ఆమె ఎదుర్కొన్న పరిస్థితులేమిటి..? ఉద్యోగ సంబంధిత ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా..? వ్యక్తిగత కారణాలు ఉన్నాయా..? లేక మరేదైనా అంశం ఈ ఘటనకు దారితీసిందా..? అనే ప్రశ్నలను లేవనేత్తుతు ప్రజాజ్యోతి దినపత్రిక ముందుగానే ప్రత్యేక కథనం ప్రచురించింది.

# రెండు తెలుగు రాష్ట్రాల నృత్య పోటీల బ్రోచర్ ఆవిష్కరణ



**ఇల్లందు, జూన్ 6, ప్రజాజ్యోతి:**
కీర్తిశేషులు బాల, సాయి జ్ఞాపకార్థం వెంకట్ డాన్స్ అకాడమీ విబిసిసి యూత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 14న ఇల్లందులోని సీనియర్ క్లబ్లో జరిగే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి నృత్య పోటీల బ్రోచర్ ను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువ కళాకారులకు ఇటువంటి పోటీలు తమ ప్రతిభను చాటుకునేందుకు మంచి వేదికగా నిలుస్తారని తెలిపారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ జూన్ 14వ తేదీ ఉదయం 9 గంటల నుండి పోటీలు ప్రారంభమవుతాయని, వెస్ట్రన్, ఫోక్, క్లాసికల్ విభాగాల్లో జూనియర్, సీనియర్ కేటగిరిలతోపాటు సోలో, డ్యూయెట్ విభాగాలలో అవకాశం ఉంటుందన్నారు. పోటీదారులు తమ నృత్య గీతాలను పెన్ డ్రైవ్ లేదా మొబైల్ ఫోన్లో తీసుకురావాలని సూచించారు. క్లాసికల్ నృత్యానికి 5 నిమిషాలు, ఫోక్, వెస్ట్రన్ నృత్యాలకు 4 నిమిషాల సమయం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి విభాగంలో కనీసం 10 ఎంట్రీలు నమోదు అయితేనే బహుమతులు ప్రధానం చేయబడతాయని, విజేతల ఎంపికలో న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రంతో పాటు ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. విజేతలకు ఆకర్షణమైన నగదు బహుమతులు ఉంటాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నృత్య కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు కడారి వెంకటేష్ 8374579497, 7989163958, బాల మాస్టర్ 9030099139 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము, సీనియర్ డ్యాన్స్ మాస్టర్స్ శ్రీకాంత్, రాజేష్, కాంగ్రెస్ నాయకులు కిన్నెర నర్సయ్య, తాటి బిక్షం, ప్రసన్న కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై సెక్రటరీ ప్రత్యేక దృష్టి



**చర్ల, జూన్06: (ప్రజా జ్యోతి ):**
చర్ల గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు గ్రామ పంచాయతీ సెక్రటరీ బానోత్ రాంబాబు చర్యలు చేపట్టారు. ఇటీవల చర్ల పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన గ్రామాభివృద్ధికి తొలి అడుగులు వేస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులు, కాలువల పరిశుభ్రత పనులను ప్రారంభించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడేలా అధికారులు, సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి వచ్చే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీ చెత్త సేకరణ వాహనానికి అందించాలని కోరారు. అలాగే వ్యాపారులు, దుకాణదారులు తమ వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్రత్యేక డస్ట్బిన్‌లలో నిల్వ ఉంచి పంచాయతీ సిబ్బందికి అప్పగించాలని సూచించారు. గ్రామ పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్న ఆయన ప్రజల సహకారంతో చర్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని ఆయన అన్నారు.

# నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం

## పోటీ పరీక్షలకు డిజిటల్ మార్గదర్శి - కొత్తగూడెంలో ఈ-క్లాసెస్ యాప్ లాంచ్



**చర్ల, జూన్ 06 (ప్రజా జ్యోతి ):**
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా రూపొందించిన “రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్” ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కోరారు. శనివారం చర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో, చక్రవర్తి ఈ-క్లాస్‌రూమ్ సహకారంతో ఈ యాప్ రూపొందించబడిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ, అధ్యయన సామగ్రి, నిపుణుల మార్గదర్శకత్వం ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటలకు కొత్తగూడెంలోని క్లబ్ ప్రాంగణం, రైటర్ బస్తీలో నిర్వహించనున్న “రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్ లాంచ్ అండ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్” కు జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ లక్ష్యంతో కృషి చేస్తున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యాప్ ద్వారా అందుబాటులో ఉండే ఉచిత కోచింగ్, అధ్యయన వనరులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయి, కారం కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు



**చర్ల, జూన్ 06 :(ప్రజా జ్యోతి ):**
మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను చర్లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి పాల్గొని ఎంపీ బలరాం నాయక్ ప్రజా సేవలను కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు పొంది మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఎంపీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రజా సేవలో అంకితభావంతో ముందుకు సాగుతున్న బలరాం నాయక్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తాండవ రాయుడు, ఇర్రసవడ్ల రాము, రంగు నరసింహమూర్తి, గూడపాటి సుదర్శన్, సత్తిబాబు, కల్లూరి నాగేశ్వరరావు, వీరభద్రం, ఖజం విజయభాస్కర్, సర్లం భిక్షపతి, సున్నం గంగరాజు, మడకం రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ విద్య అంగన్‌వాడీల్లోనే కొనసాగించాలి

**సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా**

**అధికారులకు వినతిపత్రాలు అందజేత**



**చర్ల, జూన్ 06: (ప్రజా జ్యోతి ):**
ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే కొనసాగించాలని, సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసీడీఎస్) వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చర్లలో శనివారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు సీడీపీఓ, ఎమ్మార్వో, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టి అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీ-ప్రైమరీ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయడం వల్ల ఐసీడీఎస్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ప్రాధాన్యతను తగ్గించే చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది అంగన్‌వాడీ కేంద్రాల భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రీ-ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల్లోనే అమలు చేయడంతో పాటు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే అంగన్‌వాడీ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఎన్నికల హామీ మేరకు రూ.18 వేల వేతనం అమలు చేయాలని, గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారంపై స్పందించకపోతే దశలవారీగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం అనంతరం అధికారులు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు జె. స్వరూప, సరిత, బి. కమల మనోహరి, అనసూర్య, శాంతి, రాణి, రామానుజమ్మ, సుభద్ర, సత్యవతి, భానుమతి, పద్మ, కృష్ణవేణి, సావిత్రి, భద్రమ్మతో పాటు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతిభను చాటాలి

**సాంస్కృతిక, క్రీడా రంగాల్లోనూ విద్యార్థులు రాణించాలి**

**సూపర్ డాన్స్ సీజన్--3 పోటీల్లో జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**







**కొత్తగూడెం, జూన్ 6 ( ప్రజాజ్యోతి )**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సాంస్కృతిక, క్రీడా రంగాల్లోనూ ప్రతిభ కనబరిస్తేనే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో రైసింగ్ స్టార్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి సూపర్ డాన్స్ సీజన్--3 పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ఉదయం నుంచి రాత్రి వరకు చదువులకే పరిమితం చేస్తున్నారని దీంతో వారిలో దాగి ఉన్న కళా ప్రతిభ వెలుగులోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి సరైన శిక్షణ అందిస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న చిన్నారులు ఎలాంటి బెరుకు లేకుండా అద్భుతంగా నృత్య ప్రదర్శనలు చేయడం అభినందనీయమన్నారు. కొత్తగూడెం ప్రాంతానికి చెందిన కళాకారులు జిల్లా స్థాయికే పరిమితం కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. సూపర్ డాన్స్ సీజన్--2 విజయవంతం కావడంతో సీజన్--3ను మరింత మెరుగ్గా నిర్వహించిన డాన్స్ మాస్టర్లు కనకం ప్రవీణ్ కుమార్, సందెబోయిన సంపత్ కుమార్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పోటీలకు హైదరాబాద్ దీపక్, రచ్చ మధు, భద్రాచలం శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యామిని ఆసుపత్రి వైద్యులు డాక్టర్ యామిని కుమారి, డాక్టర్ నరసింహ సంజీవ్ రావు, మాజీ కౌన్సిలర్ రుక్మేంధర్ బండారి, కొప్పుల యశ్వంత్, సహాస్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో గ్రామసభల నిర్వహణ

**ఆళ్లపల్లి. జూన్6. ప్రజా జ్యోతి**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఆళ్లపల్లి మండల పరిధిలోని మూడు గ్రామాలలో రామానుజగూడెం, అడవి రామవరం, అనంతోగు గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి. శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రధాన సమస్యలపై ముఖ్యంగా పారిశుధ్యం, వ్యవసాయం, ఉపాధి హామీ పనులు, ఘన వ్యర్థాల నిర్వహణ, విద్య (బడిబాట), తాగునీటి సమస్యల పరిష్కారంపై ఈ సభల్లో సుదీర్ఘంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి సాధించాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామసభల్లో స్థానిక సర్పంచులు, ఉపసర్పంచులు అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలి

**బంగ్లాస్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన**




**కొత్తగూడెం, జూన్ 6 ( ప్రజాజ్యోతి )**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ తక్షణమే ఈఎస్ఐ అమలు చేసి కాంట్రాక్టర్లకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ఫిబ్రవరి 12న జరిగిన సమ్మె సందర్భంగా పెండింగ్‌లో ఉన్న నో వర్క్--నో పే సర్క్యులర్‌ను వెంటనే విడుదల చేయాలని బంగ్లాస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు కె.డబ్ల్యూ. కృష్ణ మాట్లాడుతూ.. సంవత్సరం క్రితమే సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐలో కార్మికులను నమోదు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఖాతాల్లో నిధుల జమ, అమలు విధానంపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకపోవడంతో కార్మికులు ఈ పథకం ప్రయోజనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు సంభవించినప్పుడు అవసరమైన వైద్య సేవలు పొందడం అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాలేని సమయంలో లభించే ప్రయోజనాలను కార్మికులు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈఎస్ఐ అమలుకు అవసరమైన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఫిబ్రవరి 12న జరిగిన సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి నో వర్క్--నో పే సర్క్యులర్‌ను జారీ చేసి, ఎలాంటి పెనాల్టీలు విధించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగ్లాస్‌లో హౌస్‌కీపింగ్, సివిక్, గార్డెనింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారికి తక్షణమే షెడ్డు, బాత్రూం, సైకిల్ స్టాండ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి, చుక్కయ్య, సుశీల, రాజు, వెంకటేశ్వర్లు, కరుణ, తార, సోనా, లీల, సుజాత, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్

**పిర్యాదు దారులతో మర్యాదగా నడుచుకోవాలి**



**టేకులపల్లి,జూన్06,ప్రజాజ్యోతి**

:మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం తనిఖీ చేశారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్పి రోహిత్ రాజుకు గౌరవ వందన తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగారికార్డులు, రిసెప్షన్ ,లాకప్, మెన్‌బ్యారక్, టెక్నికల్‌రూం,పరిసరాలను పరిశీలించారు.సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎళ్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. కాలనీలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.ఎస్పీ మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై వేగంగా స్పందించి వారికి భరోసా కల్పించాలని కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు వేగంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పని చేయాలని అన్నారు. ప్రజా చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు భద్రత పట్ల, సైబర్ మోసాల పట్ల,సామాజిక భద్రత పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.ట్రాఫిక్ నిర్వహణ అవతరణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రజలకు వాహనదారులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.గ్రామ పంచాయతి అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యాపార నిర్వహకులు రోడ్లపై వస్తువులు పెట్టి అమ్మకూడదని రోడ్లను ఆక్రమించడం మూలంగా వాహనాలకు సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రజల భద్రతలో పోలీస్ శాఖ అనునిత్యం కృషి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు,సిఐ సత్యనారాయణ,ఎస్ఐ అలకుంట రాజేందర్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలి. గుమ్మడి నరసయ్య




**గుండాల. జూన్ 6 ప్రజాజ్యోతి.**

రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందజేయాలని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు శనివారం గ్రామపంచాయతీ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కి అందజేశారు అనంతరం ఆ ధర్నాను ఉద్దేశించి గుమ్మడి నరసయ్య , బుర్ర వెంకన్న, ఈసం శంకర్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో సకాలంలో రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందజేయాలని కోరారు. సబ్సిడీల ద్వారా వ్యవసాయ పనిముట్లను రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని దివాలా తీస్తున్నారని, రైతే రాజు అన్న పాలక పార్టీలు నేడు రైతును మోసం చేస్తున్నారని విమర్శించారు. యుద్ధం పేరుతో నరేంద్ర మోడీ రేట్లు పెంచుతూ రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును దేవుడులా భావించి వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకుపోవాలని తద్వారా రైతులు తల ఎత్తుకొని ధైర్యంగా వ్యవసాయాన్ని కాపాడుతారన్నారు భూమిలేని రైతులకు భూమి ఇవ్వాలని, ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయాలని కోరారు వ్యవసాయ ఉత్పత్తులను అందజేసి, రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య కోడూరి జగన్ పూణే మంగయ్యనాయకులు ఈసం సింగన్న, ఎట్టి రాంబాబు, తెల్లం రాజు ఊకే బాబు. జబ్బ సారయ్య, కల్తీ పాపన్న గుగ్గల వెంకటేశ్వర్లు, గట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# మండలంలో వ్యవసాయాధికారుల తనిఖీలు షురూ

**టేకులపల్లి,జూన్06,ప్రజాజ్యోతి**

వానాకాలం సాగు ప్రారంభం నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు చేపడుతున్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులకు ఏ ఇబ్బంది కలుగకూడదని చర్యలు తీసుకుంటోంది.ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు ఆధ్వర్యంలో ఆయా డివిజన్లతో పాటు మండలాల్లో అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ తనిఖీలు చేస్తున్నారు. డివిజన్లలోని ఎరువులు, విత్తనాల స్టాకు, అమ్మకాల వివరాలు, ఇతరత్ర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. విత్తనాలు అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని ఆయా డీలర్లు, దుకాణాల యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అధిక ధరలకు విక్రయించకూడదని చెబుతున్నారు. రైతులకు విక్రయించే, విత్తనాలకు సంబంధించి రసీదులు ఇవ్వాలని ఆదేశాలు ఇస్తున్నారు. ప్రతీ రైతు లైసెన్సులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇతరత్ర కొనుగోలు చేయాలని అవగాహన కల్పిస్తున్నారు. డీలర్ల వద్దకు వచ్చే రైతులకు లింక్ ప్రోడక్ట్స్, ఇతర వస్తువులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులకు కూడా నకిలీ విత్తనాలు, నాసిరకం వస్తువులు కొనుగోలు చేయరాదని సూచిస్తున్నారు.విత్తన పాకెట్స్ ను స్కాన్ చేసి ప్రభుత్వం ధృవీకరణ చేసిన కంపెనీ వ లేదా అని చూడడం జరిగినది అలాగే కంపెనీ యొక్క లైసెన్స్ వెరిఫై చేసి విత్తన డీలర్స్ నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇవాల్సినదిగా సూచించారురైతులు ఎవరు ఇతర రాష్ట్రాల నుండి విత్తనాలు తెచ్చుకోవద్దని లైసెన్స్ కలిగిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీలో ఏవో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ కోటెమ్మ అమ్మవారి ఉత్సవాలు

**ములకలపల్లి, జూన్ 06, ప్రజాజ్యోతి**

మండలంలోని నరసాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కోటెమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వార్షికోత్సవాల్లో భాగంగా శనివారం గ్రామ మహిళలు మేళతాళాల నడుమ జలబిందెలతో కాలినడకన ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. భక్తులు తీసుకువచ్చిన పవిత్ర జలాలతో అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ కొప్పుల మోహన్‌రావు పర్యవేక్షణలో ఆలయ పూజారులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు సంప్రదాయ వస్త్రాల అలంకరణలో ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులుతీర్చుకున్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం చివరి రోజు మహాపూర్ణాహుతి కార్యక్ర మం, మహా అన్నదానం, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ కొప్పుల మోహన్‌రావు, కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు



# మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## కార్డన్ అండ్ సెర్చ్? ఆపరేషన్‌లో భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్



**భద్రాచలం టౌన్ , జూన్ 6, ప్రజాజ్యోతి,**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే గంజాయి,మత్తు పదార్థాలు తీసుకోవడం జరిగే అనర్దాలను గుర్తించి ప్రజలు దూరంగా ఉండాలని భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం తెల్లవారుజామున భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యప్ప కాలనీ, రెవిన్యూ కాలనీల్లో భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో కార్డాన్ అండ్ సెర్చ్? ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 37 ద్విచక్ర వాహనాలను, 02 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీవాసులతో డీఎస్పీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ ఆపరేషన్ లో భద్రాచలం సీఐ నాగరాజు, సబ్ ఇన్స్?పెక్టర్లు, సిఆర్పిఎఫ్ సిబ్బంది, ట్రాఫిక్ స్టేషన్ల సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, నార్కోటిక్స్??? స్నీఫర్ డాగ్ పాల్గొన్నారు.

# ఎస్పీ బాలసుబ్రమణ్యం పాటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

**భద్రాచలం టౌన్ , జూన్ 6 ప్రజాజ్యోతి**

గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 80వ జయంతి సందర్భంగా భద్రాచలంలో భద్రాద్రి స్వరాంజలి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన సోలో పాటల పోటీల్లో పాల్గొని గెలుపొందిన 10 మంది విజేతలకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శనివారం నగదు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద రూ.15 వేల నగదును భద్రాచలంకు చెందిన మురళీ, రెండో బహుమతిని హైదరాబాద్‌కు చెందిన వినయ్ రూ.10 వేలు, రెడ్డిపాలెం గ్రామంకు చెందిన పెద్దిరాజు రూ.5 వేల తృతీయ బహుమతిని అందుకున్నారు. అలాగే



వంవిాళ్‌లో విజయంవాడకం చెందిన మాధవి రూ.15 వేలు ప్రథమ బహుమతి, కృష్ణవేణి ద్వితీయ బహుమతి కింద రూ.10 వేలు, పూజారి జ్యోతి రూ.5 వేలు తృతీయ బహుమతిని అందుకున్నారు. మరో నాలుగు కన్సోలేషన్ బహుమతులు కింద రూ.2,500 చొప్పున అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పూనం కృష్ణ దొర, తిప్పిన సిద్ధులు, తాండ్ర వెంకట రమణారావు, బీవీ రమణారెడ్డి అనుమాండ్ల నాగరాజు,చల్లగుల్ల నాగేశ్వరరావు, మణుగూరు కురీ నాగేశ్వరరావు,ఆవుల నరసింహారావు పాల్గొన్నారు .

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -ఎంపీఓ శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ తాతారావు



**పినపాక,జూన్ 06(ప్రజాజ్యోతి):**

పినపాక మండలం పాండురంగాపురం గ్రామపంచాయతీలో సర్పంచ్ ఈసంభవతి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఓ శ్రీనివాసరావు, మండల స్పెషల్ ఆఫీసర్ తాతారావు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో గ్రామస్థులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కూడా గ్రామసభలో చర్చించారు. అనంతరం నూతనంగా ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ప్రశాంతి, వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.


# మండలంలో వ్యవసాయాధికారుల తనిఖీలు షురూ

**టేకులపల్లి, జూన్06,ప్రజాజ్యోతి:**



వానాకాలం సాగు ప్రారంభం నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఫెర్టిలైజర్స్ దుకాణాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు చేపడుతున్నారు. విత్తనాల కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులకు ఏ ఇబ్బంది కలుగకూడదని చర్యలు తీసుకుంటోంది.ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వేల్పుల బాబురావు ఆధ్వర్యంలో ఆయా డివిజన్లతో పాటు మండలాల్లో అధికారులు విస్తృతంగా పర్యటిస్తూ తనిఖీలు చేస్తున్నారు. డివిజన్లలోని ఎరువులు, విత్తనాల స్టాకు, అమ్మకాల వివరాలు, ఇతరత్ర రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. విత్తనాలు అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. రైతులకు ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని ఆయా డీలర్లు, దుకాణాల యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అధిక ధరలకు విక్రయించకూడదని చెబుతున్నారు. రైతులకు విక్రయించే, విత్తనాలకు సంబంధించి రసీదులు ఇవ్వాలని ఆదేశాలు ఇస్తున్నారు. ప్రతీ రైతు లైసెన్సులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇతరత్ర కొనుగోలు చేయాలని అవగాహన కల్పిస్తున్నారు. డీలర్ల వద్దకు వచ్చే రైతులకు లింక్ ప్రోడక్ట్స్, ఇతర వస్తువులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులకు కూడా నకిలీ విత్తనాలు, నాసిరకం వస్తువులు కొనుగోలు చేయరాదని సూచిస్తున్నారు.విత్తన పాకెట్స్ ను స్కాన్ చేసి ప్రభుత్వం ధృవీకరణ చేసిన కంపెనీ వ లేదా అని చూడడం జరిగినది అలాగే కంపెనీ యొక్క లైసెన్స్ వెరిఫై చేసి విత్తన డీలర్స్ నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇవాల్సినదిగా సూచించారురైతులు ఎవరు ఇతర రాష్ట్రాల నుండి విత్తనాలు తెచ్చుకోవద్దని లైసెన్స్ కలిగిన డీలర్ వద్దనే కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ తనిఖీలో ఏవో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.


# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి అర్చన

**భద్రాచలం టౌన్ , జూన్ 6 , ప్రజాజ్యోతి**



భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో శనివారం ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసి అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రవీంద్రనాథ్



**టేకులపల్లి,జూన్06,ప్రజాజ్యోతి**

టేకులపల్లి మండలం లచ్చగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాని ఎంపీడీవో రవీంద్రనాథ్ శనివారం పరిశీలించారు.లచ్చగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రవీంద్ర పాల్గొన్ని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో ఎక్కువమంది కూలీలు రావడం సంతోషంగా ఉందని,గ్రామంలోని ప్రతి గ్రామంలో జోరుగా పనులు జరుగుతున్నాయని తెలిపారు.జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులకు హాజరు కావాలని సూచించారు.దినసరి వేతనం రోజుకు రూ 307/- పని చేయాలని కోరారు. నర్సరీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, గ్రామ ఉపసర్పంచ్ కంగల సరోజ,గ్రామ కార్యదర్శి సునీత,ఏఈఓ రెహనా బేగం, వైద్య శాఖ సిబ్బంది మానస, జిపిఓ కన్నయ్య, విద్యాశాఖ కుంజా రవి, విద్యుత్ శాఖ లచ్చు, టి ఏ బీముడు, ఎఫ్ ఎ సత్యనారాయణ,వివో సభ్యులు, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హైటెన్షన్ విద్యుత్ లైన్ షిఫ్టింగ్‌కు చర్యలు తీసుకోవాలి

**ఎంపీ రఘురాం రెడ్డికి కార్పొరేటర్ జయలక్ష్మి మనోహర్ రావు వినతి**



**కొత్తగూడెం, జూన్ 6, ప్రజాజ్యోతి:**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36, 38, 39, 45 డివిజన్లలో జనావాసాల మీదుగా వెళ్తున్న 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్‌ను అత్యవసరంగా షిఫ్ట్ చేయాలని 36వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామసహాయం రఘురాం రెడ్డిని కోరారు.మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎంపీకి ఆమె వినతిపత్రం సమర్పించారు. సీతారామపట్నం విద్యుత్ ఉపకేంద్రం నుంచి పాల్వంచ పట్టణ విద్యుత్ ఉపకేంద్రం వరకు ఉన్న 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ గట్టాయిగూడెం, ఒడ్డుగూడెం, టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివాస గృహాలు, జనావాసాల మీదుగా వెళ్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని వివరించారు.ఈ హైటెన్షన్ లైన్ కారణంగా గతంలో పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, పలువురు గాయపడటంతో పాటు ప్రాణనష్టం కూడా సంభవించిన విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా లైన్‌ను ప్రత్యామ్నాయ మార్గంలోకి మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు.లైన్ షిఫ్టింగ్‌కు సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. అవసరమైన నిధులను మంజూరు చేయించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సమస్యను పరిశీలించి, సంబంధిత శాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నాం

**భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**భద్రాచలం టౌన్ , జూన్ 6, ప్రజాజ్యోతి**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాల,వసతి గృహాలు, పోస్ట్? మెట్రిక్ హాస్టల్ మరియు గురుకులాలు, ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త మెనూ ప్రకారము నాణ్యమైన భోజనంతో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట్? అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటీడీఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 115 ఆశ్రమ పాఠశాలలు,వసతి గృహాలు, పి ఎం హెచ్ హాస్టల్స్??, 32 గురుకుల విద్యాలయాలలో తాజా కూరగాయలు, ఇతర రకాల పండ్లు, స్కిన్లెస్ చికెన్, మటన్ సరఫరా చేయుటకు మరియు క్యాటరింగ్, స్వైపింగ్ శానిటేషన్ కొరకు కమిటీ సభ్యులు, సరకులు సరఫరా చేసే ఏజెన్సీ దారుల సమక్షంలో టెండర్ బాక్స్??? తెరిచి టెండర్ ప్రక్రియ నిర్వహించారు. ఈ టెండరు ప్రక్రియలో 278 మంది టెండర్లు దాఖలు చేయగా తక్కువ ధరకు కోట్ చేసిన వారికి టెండర్లు దక్కాయి. అనంతరం పీవో రాల్ మాట్లాడుతూ టెండరు నిబంధనల ప్రకారం సరుకులు, మాంసం, పండ్లు, కూరగాయలు నిర్ణీత సమయంలో నాణ్యతతో కూడినవి సరఫరా చేయాలని, నాసిరకమైనవి సరఫరా చేసినట్లు ఫిర్యాదులొస్తే శాఖపరమైన చర్యలతో పాటు మూడు సంవత్సరాలు గిరిజన విద్యా సంస్థల్లో ఎక్కడ టెండరు దాఖలు చేయకుండా బ్లాక్ చేస్తామని పేర్కొన్నారు. శాసన సభ్యులు, అధికారులు ఆకస్మిక తనిఖీ చేసిన సమయంలో తాజా సరుకులు కాకుండా నాసిరకంగా ఉండేవి కనిపిస్తే ఏజెన్సీదారులకు అక్కడికక్కడే బ్లాక్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని చందన, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, డి ఎం జిసిసి సమ్మయ్య, ఏ సి ఎం ఓ రమేష్, భద్రాచలం ఏటిడిఓ అశోక్ కుమార్, చంద్రమోహన్, సత్యవతి, భారతీదేవి పాల్గొన్నారు.

# ఇసుక కొరత నివారించాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: ఎస్కే సాబీర్ పాషా**

**అభివృద్ధి పనులకు ఇసుక అందుబాటులోకి తేవాలని డిమాండ్.**

**?ధరల పెరుగుదలపై 10న కలెక్టరేట్ ముట్టడి పిలుపు**

**పాల్వంచ, జూన్ 6, ప్రజాజ్యోతి:**
జిల్లాలో ఇసుక కొరతను వెంటనే నివారించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో నిర్వహించిన సీపీఐ పాల్వంచ మండల విస్తృత కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఇసుక కొరత కారణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్థానికంగా ఇసుక సరఫరా చేసేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో పోడు సాగుదారులపై అటవీశాఖ అధికారులు దాడులు చేసి ఇబ్బందులకు గురిచేయవద్దని, పోడు భూముల్లో సాగుకు అనుమతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పోడు రైతులపై కవ్వింపు చర్యలు కొనసాగితే ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని గోనె సంచులు, కాటాలు, హమాలీలు, రవాణా వాహనాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. రైతులు విక్రయాల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ప్రజా సమస్యల



పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాల్ హమాలి కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**కుమ్మరి కుంట్ల నాగన్న**

**హాల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి**

**బయ్యారం జూన్ 6 ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం లో హాల్ హమాలి మండల కమిటీ సమావేశం వెన్ను మోహన్ అధ్యక్షతన నిర్వహించడం, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాల్ హమాలీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అమాలి కార్మికులకి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని శ్రీఅమాలి కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి హమాలి కార్మికుడికి నెలకు 6000 చొప్పున పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రతి హమాలీ కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ ప్రభుత్వం చేయించాలని పనిచేస్తున్న సందర్భంలో కార్మికుడు మరణిస్తే ప్రభుత్వము 25 లక్షల ఎక్స గ్రేసియా ఇవ్వాలని ,మట్టి ఖర్చుల కింద 50 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ రెండున్నర సంవత్సరాలైనా అమాలి కార్మికులకి ఇచ్చిన హామీలను అసెంబ్లీలో చర్చించకుండా కాలయాపన చేస్తున్నారు ఇప్పటికే అనేకసార్లు హమాలీ కార్మికులు ధర్నాలు రాస్తూరోకులు, తాసిల్దార్ కార్యాలయం ముందు జిల్లా కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అయినా కానీ హమాలి కార్మికులకి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తా ఉన్నది

# 25 ఏళ్ల జ్ఞాపకాల సందడి

**భద్రాచలం పబ్లిక్ స్కూల్‌లో సిల్వర్ జూబ్లీ అలుమ్నీ మీట్**

**ఆవిష్కృతమైన సరస్వతీ మాత విగ్రహం**

**జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ ప్రశాంత్ కిటుకులే**




బూర్గంపాడు, జూన్ 6, ప్రజా జ్యోతి : కాలం ఎంత వేగంగా మారినా పాఠశాల జ్ఞాపకాలు మాత్రం మనసు మడతల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. బాల్యంలోని అల్లరులు, తరగతి గదుల్లో నేర్చుకున్న పాఠాలు, గురువుల మార్గదర్శనం, సహచరులతో పంచుకున్న అనుబంధాలు జీవితాంతం మధురస్మృతులుగానే మిగిలిపోతాయి. అలాంటి జ్ఞాపకాలను మరోసారి నెమరువేసుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలోని ఐటీసీ అనుబంధ విద్యాసంస్థ భద్రాచలం పబ్లిక్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో 2000–2001 పదో తరగతి (25వ బ్యాచ్) విద్యార్థుల సిల్వర్ జూబ్లీ అలుమ్నీ మీట్ శనివారం ఘనంగా నిర్వహించారు. పాత మిత్రులు, గురువులు, విద్యార్థులు ఒకేచోట కలుసుకోవడంతో పాఠశాల ఆవరణ ఆత్మీయతతో కళకళలాడింది. పాత తరగతి గదులు, ఆటస్థలాలు, పాఠశాల ప్రాంగణాన్ని మరోసారి సందర్శించిన పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల క్రితం నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.

**జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం**

పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ కిటుకులే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజయాల వెనుక గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పాఠశాలల్లో పొందిన విలువలు, క్రమశిక్షణ, సంస్కారం జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. 25 సంవత్సరాల తర్వాత కూడా పాఠశాల పట్ల, గురువుల పట్ల అభిమానాన్ని చాటుతూ పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు.

**ఆవిష్కృతమైన సరస్వతీ మాత విగ్రహం**

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీ మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. విద్యకు, జ్ఞానానికి ప్రతీకగా నిలిచే సరస్వతీ మాత ఆశీస్సులతో మరిన్ని తరాలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విగ్రహావిష్కరణ అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**గురువులకు ఘన సత్కారం**

తమ జీవితాలను తీర్చిదిద్దిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువుల ఆశీస్సుల వల్లే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నామని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు ఇలాహీ బక్షితో పాటు పూర్వ అధ్యాపకులు డీఎస్–ఎస్ శర్మ, కృష్ణప్రసాద్, పీఈటీ రవీంద్రనాథ్, ఎంఎస్ఆర్ మూర్తి, ఎస్ కామేశ్వరరావు, మార్టిన్ లూథర్ కింగ్, రాజేంద్ర ప్రసాద్ తదితరులను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ప్రస్తుత ఉపాధ్యాయ బృందాన్ని కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థి దశలో జరిగిన అనేక సంఘటనలను గుర్తు చేసుకుంటూ ఆనాటి అనుభవాలను పంచుకున్నారు.

**జ్ఞాపకాలతో నిండిన కలయిక**

కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహాలు కాలగమనంలో మరింత బలపడతాయని, జీవిత ప్రయాణంలో అవి ప్రత్యేక స్థానం కలిగి ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 2000–2001 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన నిమ్మల గౌతమ్, దుర్గాప్రసాద్, మనోహర్, షబీర్, కాల్విన్, నవ్య అరుణ, దీపిక, సూర్యకుమారి, డాక్టర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు, పూర్వ అధ్యాపకులు, ప్రస్తుత ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సిల్వర్ జూబ్లీ అలుమ్నీ మీట్ సందర్భంగా పాఠశాల ప్రాంగణం మరోసారి విద్యార్థుల సందడితో కళకళలాడింది. కాలం దూరం చేసిన మిత్రులను మళ్లీ ఒకచోట చేర్చిన ఈ వేడుక, గురు–శిష్య బంధానికి అద్దం పట్టడమే కాకుండా 25 ఏళ్ల క్రితం ప్రారంభమైన స్నేహ బంధాలకు కొత్త ఊపిరి పోసింది. పాఠశాల జీవితం ముగిసినా ఆ అనుబంధాలు ఎప్పటికీ చెదిరిపోవని, గురువుల పట్ల కృతజ్ఞత మరియు స్నేహితుల పట్ల ఆప్యాయత కాలగమనానికి అతీతమని ఈ వేడుక మరోసారి చాటిచెప్పింది.

# టీకా కార్యక్రమాలపై అధికారుల ఆకస్మిక తనిఖీలు

**అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ముగ్గురు సిబ్బంది**

**బాలికలకు ఇచ్చే టీకాల అమలులో లోపాలు గుర్తింపు**

**టీకాల వృథాపై ఆందోళన వ్యక్తం చేసిన అధికారులు**



చుంచుపల్లి , జూన్ 6 ( ప్రజాజ్యోతి ) జిల్లాలో టీకా కార్యక్రమాలు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు జిల్లా శిశు ఆరోగ్య, రోగనిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రతాప్ పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణ ఆరోగ్య కేంద్రం, రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 14వ వార్డు, పంజాబ్ గడ్డ అంగన్‌వాడీ కేంద్రం, అలాగే పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెరియం తండా టీకా కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ముగ్గురు మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీంతో టీకా కార్యక్రమాల నిర్వహణపై ప్రభావం పడినట్లు అధికారులు గమనించారు. అలాగే బాలికలకు అందించే ప్రత్యేక టీకా కార్యక్రమం కూడా నిర్వహించకపోవడం గుర్తించారు. రామవరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా టీకా కార్యక్రమాల అమలులో పలు లోపాలు బయటపడ్డాయి. అర్హులైన పిల్లల జాబితాలను సక్రమంగా నిర్వహించకపోవడంతో కొన్ని టీకా కేంద్రాల్లో ఒక్క లబ్ధిదారుడు కూడా నమోదు కాని పరిస్థితులు కనిపించాయని అధికారులు తెలిపారు. అవసరానికి మించి టీకాలను కేంద్రాలకు తీసుకెళ్లడం వల్ల వాటి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిం చారు. అలాగే ఒక్క చిన్నారి కోసం కొత్త సీసా తెరవడం, కేంద్రాల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల టీకాలు వృథా అవుతున్నట్లు గుర్తించారు. పెనగడప పరిధిలోని బెరియం తండా టీకా కేంద్రంలో రికార్డులను శాఖ నిబంధనల ప్రకారం నమోదు చేయకుండా సాధారణ నోట్‌బుక్స్‌లో నమోదు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్ని వివరాలను నిర్దేశిత రిజిస్టర్లలోనే నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ టీకా కార్యక్రమాల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమన్నారు. టీకాల నిల్వ, పంపిణీ, నిర్వహణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. టీకాల వృథాను నివారించి ప్రతి అర్హులైన చిన్నారికి లబ్ధిదారుడికి సకాలంలో టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను రోడ్డెక్కిస్తే సీజ్

**- భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరిక**



భద్రాచలం టౌన్ , జూన్ 3 , ప్రజాజ్యోతి, పిల్లల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ఫిట్‌నెస్ లేని విద్యా సంస్థల బస్సులు రోడ్లపై కనిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వాహనాలను సీజ్ చేస్తామని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు.?మణుగూరులోని స్నేహ గార్డెన్స్‌లో మణుగూరు డివిజన్ పరిధిలోని విద్యా సంస్థల యాజమాన్యాలు, స్కూల్ బస్సు డ్రైవర్లు మరియు సహాయకుల కోసం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణాలు చాలా విలువైనవని, వారి భద్రతను కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యాలు, డ్రైవర్లు మరియు రవాణా శాఖపై సమానంగా ఉందన్నారు.

**డ్రైవర్ల మైండ్‌సెట్ మారాలి**

రోడ్డు ప్రమాదాలకు వాహన పరిస్థితి మాత్రమే కారణం కాదని, డ్రైవర్ల మానసిక స్థితి కూడా కీలకమని పుల్లయ్య స్పష్టం చేశారు. "సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం సేవించడం, నిద్రమత్తు, అతివేగం, కోపం.. ఇవన్నీ ప్రమాదాలకు దారితీస్తాయి. డ్రైవర్లు ప్రశాంతంగా, అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకుంటే ఎన్నో ప్రమాదాలను నివారించవచ్చు" అని ఆయన సూచించారు.

**పాఠశాల బస్సులకు తప్పనిసరి నిబంధనలు**

బస్సులకు కచ్చితంగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, పీయూసీ ఉండాలి.

?ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, స్పీడ్ గవర్నర్, జీపీఎస్ ఉండటం తప్పనిసరి.?స్కూల్ బస్సు డ్రైవర్లకు కనీసం ఐదేళ్ల అనుభవం ఉండాలి, వారి వయస్సు 60 ఏళ్లు మించకూడదు.?15 ఏళ్లు పైబడిన పాత బస్సులను విద్యార్థుల రవాణాకు వినియోగించకూడదు.?విద్యార్థులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు సహాయకులు (అటెండెంట్) అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి.

**లక్ష్యం 'అరైవ్-అలైవ్'**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్–అలైవ్' కార్యక్రమం ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను నివారించి, అందరూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడమేనని పుల్లయ్య తెలిపారు. విద్యార్థులు ఉదయం పాఠశాలకు బయలుదేరి, సాయంత్రం క్షేమంగా ఇళ్లకు చేరేలా చూడటమే మనందరి ప్రాథమిక బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రతినిధులు ఎమ్.అరవింద్ కుమార్, జి.మధుసూదన్ రెడ్డి, ఎండీ ఈసబ్ షరీఫ్, ప్రతాప్ రెడ్డి, ఐజాక్ థామస్, శ్రీనివాస్, చంద్రమౌళి, సంపత్ రెడ్డి, జానిమియా ఖాన్, రామన్ రెడ్డి, నరేందర్, రవాణా శాఖ సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బాలాజీ కళ్యాణం

**భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం**



అన్నపురెడ్డిపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి: అన్నపురెడ్డిపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన సన్నిధానంలో శనివారం శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ మేనేజర్ పి.వి. రమణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్వంచ వాస్తవ్యులు నాలం వెంకట సీతారాం బాబు, సంధ్య దంపతులు స్వామివారి కళ్యాణోత్సవాన్ని జయించి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేపట్టారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. అనంతరం దాత్ర దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తజన సందోహంతో కళకళలాడింది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని భక్తులు వేడుకున్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# సింగరేణి మెడికల్ బోర్డు మిస్టరీపై ఏసీబీ కన్ను

**- ప్రజాజ్యోతి కథనం తర్వాత కొత్త మలుపు..! - ఏసీబీ విచారణ కొనసాగుతోందన్న సమాచారం**

**- ఇప్పటికే ఇద్దరు అరెస్టు.. శాఖాపరమైన చర్యలూ - మెడికల్ మాయాజాలంపై ముందుగానే ప్రశ్నించిన ప్రజాజ్యోతి**

**- మెడికల్ బోర్డు వ్యవహారంలో అసలు సూత్రధారులు ఎవరూ..?**

**మెడికల్ బోర్డు వ్యవహారంలో అసలు నిజాలు బయటపడాలంటున్న కార్మిక వర్గాలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , జూన్ 6 (ప్రజాజ్యోతి )** సింగరేణి మెడికల్ బోర్డు వ్యవహారంలో అక్రమాలు జరుగుతున్నాయంటూ కార్మిక వర్గాల్లో చాలా కాలంగా వినిపిస్తున్న ఆరోపణలకు తాజాగా కొత్త ఊపు వచ్చింది. మెడికల్ బోర్డుల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణ కొనసాగుతోందని ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులు అరెస్టైనట్లు సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన వివరాల ద్వారా తెలిసింది. దీంతో కొంతకాలంగా కార్మిక వర్గాల్లో చర్చకు దారితీసిన మెడికల్ బోర్డు వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ మధ్యకాలంలో సింగరేణిలో మెడికల్ మాయాజాలం..?, లక్షల దందాతో ఉద్యోగాల జోరు..?, మధ్యవర్తుల వలయంలో మెడికల్ బోర్డు..? అనే శీర్షికలతో ప్రజాజ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. మెడికల్ బోర్డుల పేరుతో భారీగా డబ్బులు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు, మధ్యవర్తుల హవా, నిజంగా అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు న్యాయం జరగడం లేదన్న ఆవేదనలను ఆ కథనంలో ప్రస్తావించింది. అప్పట్లో ఈ ఆరోపణలు కేవలం ప్రచారమా..? లేక వాటి వెనుక వాస్తవాలు ఉన్నాయా..? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజాగా సింగరేణి యాజమాన్యం విడుదల చేసిన వివరణలో మెడికల్ బోర్డు వ్యవహారంపై ఏసీబీ విచారణ కొనసాగుతోందని ఇద్దరు ఉద్యోగులు అరెస్టైనట్లు పేర్కొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. డిపెండెంట్, కారుణ్య నియామకాల కోసం నిర్వహించే మెడికల్ బోర్డుల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ బాధితులు, కార్మికుల నుంచి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో యాజమాన్యమే ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అదే సమయంలో సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా శాఖాపరమైన విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిసింది. ప్రజాజ్యోతి కథనంలో అప్పట్లో లేవనెత్తిన అంశాల్లో ముఖ్యంగా ఒక్కో మెడికల్ కేసుకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారనే ప్రచారం, మధ్యవర్తుల వ్యవస్థ, అర్హులైన వారికి న్యాయం జరగడం లేదన్న ఆరోపణలు ప్రధానంగా ఉన్నాయి.

మెడికల్ బోర్డుల పారదర్శకతపై కూడా ప్రశ్నలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు యాజమాన్యం విడుదల చేసిన వివరాల్లో సైతం దళారుల ప్రమేయం, అమాయక కార్మికులను మో సం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో విచారణ కొనసాగుతోందని ప్రస్తావించడంతో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశమైంది. దీంతో కార్మిక వర్గాల్లో చాలా కాలం గా వినిపిస్తున్న అనుమానాలను పూర్తిగా కొట్టిపారేయలేమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఏసీబీ, విజిలెన్స్ విచారణలను వేగవంతం చేసి అక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని పలు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**విచారణ ఎటు దారి తీస్తుంది..?**

ఇప్పటికే ఇద్దరు ఉద్యోగుల అరెస్టుతో మెడికల్ బోర్డు వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంకా ఎవరెవరి పాత్ర ఉందనే అంశంపై ఏసీబీ దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. మరోవైపు సింగరేణి విజిలెన్స్ కూడా శాఖాపరమైన విచారణ చేపడుతోంది. ఈ రెండు దర్యాప్తుల్లో వెలుగులోకి వచ్చే అంశాలు సింగరేణి ఉద్యోగ నియామకాల వ్యవస్థలో కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

**ప్రజాజ్యోతి లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయా..?**

మెడికల్ బోర్డు పేరుతో డబ్బులు చేతులు మారుతున్నాయా..? మధ్యవర్తుల పాత్ర ఎంతవరకు ఉంది..? నిజంగా అర్హులైన వారికి అన్యాయం జరిగిందా..? విజిలెన్స్‌కు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు ఆలస్యమయ్యాయా..? అనే ప్రశ్నలను ప్రజాజ్యోతి ముందుగానే లేవనెత్తింది.

ప్రస్తుతం ఏసీబీ విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఆ ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. కార్మికులు, నిరుద్యోగ యువత, ఉద్యోగార్థులు ఇప్పుడు ఒక్కటే కోరుతున్నారు. మెడికల్ బోర్డు వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని. అప్పుడు మాత్రమే సింగరేణి ఉద్యోగ నియామకాల వ్యవస్థపై నెలకొన్న అనుమానాలకు తెరపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# యువతి మృతి వెనక అసలు నిజాలేమిటి..?

**జిల్లాలో చర్చనీయంశంగా మారిన పీవీకే-5 అప్రెంటిస్ యువతి మరణం**

**సోషల్ మీడియాలో చర్చలు.. ప్రజాజ్యోతి కథనం తర్వాత వేగం పెరిగిన వ్యవహారం**

**రంగంలోకి దిగిన గిరిజన, ఎస్సీ-ఎస్టీ సంఘాలు**

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రం**

**పోలీసులు, సింగరేణి విజిలెన్స్ సమగ్ర విచారణ జరపాలన్న డిమాండ్**



**కొత్తగూడెం, జూన్ 6 (ప్రజాజ్యోతి)** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే-5 ఇంక్లైన్‌లో అప్రెంటిస్‌గా పనిచేసిన గిరిజన యువతి (23) మృతి ఘటన రోజురోజుకూ మరింత చర్చనీయాంశంగా మారుతోంది. యువతి మరణానికి దారితీసిన పరిస్థితులపై అనేక ప్రశ్నలు తలెత్తుతుండగా సోషల్ మీడియాతో పాటు ప్రజాసంఘాల్లోనూ ఈ అంశంపై విస్తృత చర్చ సాగుతోంది. యువతి మరణం వెనక అసలు కారణాలేమిటి..? ఆమె ఎదుర్కొన్న పరిస్థితులేమిటి..? ఉద్యోగ సంబంధిత ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా..? వ్యక్తిగత కారణాలు ఉన్నాయా..? లేక మరేదైనా అంశం ఈ ఘటనకు దారితీసిందా..? అనే ప్రశ్నలను లేవనేత్తుతు ప్రజాజ్యోతి దినపత్రిక ముందుగానే ప్రత్యేక కథనం ప్రచురించింది. ఈ ఘటనపై కేవలం సాధారణ విచారణ కాకుండా పోలీసు శాఖతో పాటు సింగరేణి విజిలెన్స్ విభాగం కూడా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాలని ఆ కథనంలో ప్రస్తావించగా ప్రస్తుతం అదే డిమాండ్‌ను పలు ప్రజాసంఘాలు కూడా వినిపిస్తున్నాయి. సంఘటనకు ముందు, తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు, యువతి ఎదుర్కొన్న పరిస్థితులు, ఆమె సన్నిహితులతో జరిగిన సంభాషణలు, ఉద్యోగ వాతావరణం తదితర అంశాలపై లోతైన విచారణ జరిపితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో వివిధ రకాల ప్రచారాలు, ఊహాగానాలు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారిక విచారణ ద్వారానే నిజానిజాలు బయటపడతాయని అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకు సోషల్ మీడియా, ప్రజా వేదికలకే పరిమితమైన ఈ వ్యవహారంలో గిరిజన సంఘాలు, ఎస్సీ-ఎస్టీ సంఘాలు అధికారికంగా రంగంలోకి దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సంఘాల నాయకులు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెంరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వసుమతి అకాల మరణం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. ఉన్నత చదువులు పూర్తి చేసి భవిష్యత్తులో మంచి ఉద్యోగం సాధించాలని ఆశపడిన యువతి ఈ స్థితికి చేరుకోవడం బాధాకరమన్నారు. యువతి మృతికి సంబంధించిన పలు ఆరోపణలు, అనుమానాలు ప్రస్తుతం వినిపిస్తున్న నేపథ్యంలో వాటిని నిర్లక్ష్యం చేయకుండా సమగ్రంగా విచారించాలని కోరారు. యువతి మృతికి సంబంధించి పీవీకే-5 గనిలోని కొందరు అధికారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయని వాటిలో వాస్తవం ఉన్నదా లేదా అనే అంశాన్ని విచారణ ద్వారానే తేల్చాలని సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఎవరిపైనా ముందస్తు నిర్ణయాలకు రావడం సరైంది కాదని అదే సమయంలో ఆరోపణలను పూర్తిగా విస్మరించడం కూడా సరికాదన్నారు. అందువల్ల నిష్పక్షపాత దర్యాప్తు జరిపి వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణి విజిలెన్స్ విభాగం, పోలీసు శాఖ సమన్వయంతో విచారణ జరిపితే అనేక సందేహాలకు సమాధానాలు లభించే అవకాశం ఉందన్నారు. యువతి మృతికి ముందు జరిగిన పరిణామాలు, విధి నిర్వహణ సమయంలో ఎదురైన పరిస్థితులు, ఆమె మానసిక స్థితిపై ప్రభావం చూపిన అంశాలు తదితర కోణాల్లో విచారణ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే సోషల్ మీడియాలో అనేక కథనాలు, పోస్టులు వైరల్ అవుతున్న నేపథ్యంలో అధికారిక విచారణ ద్వారా నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని స్థానికులు కూడా అభిప్రాయపడుతున్నారు. లేకపోతే ఊహాగానాలు, ప్రచారాలు మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. గిరిజన సంఘాలు, ఎస్సీ-ఎస్టీ సంఘాల జోక్యంతో ఈ వ్యవహారం ఇప్పుడు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సంఘాల నాయకులు స్పష్టం చేశారు. అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. యువతి కుటుంబానికి న్యాయం జరగాలని ఆమె మృతికి గల అసలు కారణాలు బయటపడాలని బాధ్యులు ఎవరైనా ఉంటే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు, ఎస్సీ-ఎస్టీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ ఎ. భాస్కరరావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ భూక్య వెంకట్రావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి. రాందాస్, ముఖ్య నాగేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా లైజన్ ఆఫీసర్ జర్పుల లింగా, భూక్య భీముడు, బి. రమేష్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ భూక్య తౌర్యా నాయక్, ఎస్టేట్ ఆఫీసర్ తరుపుల లింగ తదితరులు పాల్గొన్నారు.

**కుల సంఘాల ఎంట్రీతో కొత్త మలుపు**

యువతి మృతి ఘటనపై గిరిజన సంఘాలు, ఎస్సీ-ఎస్టీ సంఘాలు అధికారికంగా రంగంలోకి దిగడం ఈ వ్యవహారానికి కొత్త మలుపుగా మారింది. ఇప్పటివరకు సోషల్ మీడియా, ప్రజా చర్చలకే పరిమితమైన అంశం ఇప్పుడు అధికారుల దృష్టికి వెళ్లింది. బాధిత కుటుంబం తరపున సంఘాలు ముందుకు రావడంతో పూర్తి స్థాయి విచారణ జరిగే అవకాశాలు పెరిగాయని స్థానికులు భావిస్తున్నారు. వాస్తవాలు వెలుగులోకి వస్తేనే బాధిత కుటుంబానికి న్యాయం జరిగినట్లవుతుందని అదే సమయంలో నెలకొన్న అనుమానాలు, ప్రచారాలకు తెరపడే అవకాశం ఉంటుందని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి.